బీఆర్ఎస్ వైపు యువత అడుగులు

- నియోజకవర్గ ఎన్నికల

సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి

వనపర్తి,అక్టోబర్ 27: గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ప్రజల కండ్ల ముందున్నదని నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూర్ ప్రమోద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి నివాసంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్యవశం గిరి ఆధ్వర్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన యువకులు బాలరాజుతో పాటు 20మంది నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్లుగా బడుగు బల హీన వర్గాల అభివృద్ధి దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవే శపెట్టి, దేశం లోనే తెలంగాణ ఆదర్శంగా నిలి చిందన్నారు. కార్యక్రమంలో పట్ట ణ బీఆర్ఎస్ నాయకులు, కా ర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమోద్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరుతున్న బజేపీ, కాంగ్రెస్‌కు చెందిన యువత



బాలుకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ప్రమోద్‌రెడ్డి

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ కార్యకర్త

పెద్దమందడి, అక్టోబర్ 27 : మండలంలోని మనిగిల్ల గ్రా మానికి చెందిన బీజేపీ కార్యకర్త బాలు శుక్రవారం రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాడు. ముందుగా పార్టీలో చేరిన బాలుకు గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రమోద్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని, పదేండ్లలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. వనపర్తి నియోజకవర్గాన్ని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని, బీడుబారిన భూములకు సాగునీటిని తీసుకొచ్చి సస్యశ్యామలం చేసిన చేసి రైతుల పక్షపాతిగా ఉన్నారన్నారు. అభివృద్ధి ప్రదాత మంత్రి నిరంజన్‌రెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. పార్టీలో కొత్త, పాత తేడా లేకుండా అందరూ సమిష్టిగా పనిచేయాలని, ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. అనంతరం పార్టీ లో చేరిన బాలు మాట్లాడుతూ రాష్ట్రం, నియోజకవర్గంలో సీఎం కేసీఆర్, మంత్రి నిరంజన్‌రెడ్డి చేసిన అభివృద్ధికి చూసి బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పలుస శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శశివర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గణేశ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 27: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బుర్ర శ్రీనివాస్‌గౌడ్ కిరాణం డబ్బా శుక్రవారం షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోయింది. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి డబ్బాను పరిశీలించి యజమాని శ్రీనివాస్‌గౌడ్‌ను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మంత్రి గెలవాలని దర్గాలో ప్రార్థనలు చేస్తున్న జిల్లా బీఆర్ఎస్ అధికార ప్రతినిధి , మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

ఎన్నికల్లో మంత్రి గెలవాలని దర్గాలో ప్రార్థనలు

వనపర్తి/ వనపర్తి టౌన్, అక్టోబర్ 27 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గెలుపు కోసం జిల్లా కేంద్రంలోని నల్లచెరువు ట్యాంక్‌బండ్ వద్ద నూతనంగా నిర్మించిన మహబూబ్‌సాని దర్గాలో జిల్లా బీఆర్ఎస్ అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మహ్మద్ ఖాజా ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి నిరంజన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని వారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో చిన్నుమియా , నాగవరం నరేశ్, పుట్టపాకల మహేశ్, నీలస్వామి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మొక్కలకు నీళ్లు పడుతున్న డీఆర్డీవో నర్సింగరావు

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

- డీఆర్డీవో నర్సింగరావు

వనపర్తి రూరల్, అక్టోబర్ 27 : మొక్కల సంరక్షణ మన అందరి బాధ్యత అని డీఆర్డీవో నర్సింగరావు అన్నారు. శుక్రవారం నిర్వహించి ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా చిమనగుంటపల్లి గ్రామ పంచాయతీలోని నర్సరీలను ఆయన పరిశీలించారు. ముందుగా ఆయన అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మొక్కల పెంపకం వాటి సంరక్షణ బాధ్యత ఎలా ఉందని, మొక్కల ఎదుగుదలకు వినియోగిస్తున్న పరికరాలు, పలు అంశాల సంబంధించి క్షేత్ర స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా బాధ్యతయుతంగా పని చేయాలని ఎంపీడీవోకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుదర్శన్ ఏపీవో సుకన్య , పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

ఆదివాసీల గొంతుక కొమురం భీం

ఖిల్లాలో కొమురంభీం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 27 : ఆదివాసీల గొంతుక కొమురం భీం అని సామాజిక కార్యకర్త కమ్మరి గోపి అన్నారు. మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కొమురంభీం వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ముందుగా కొమురం భీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీటీసీ సామ్యనాయక్, సామాజిక కార్యకర్త కమ్మరి గోపి మాట్లాడారు. ఆదివాసీల హక్కుల కోసం నిజాం ప్రభుత్వంపై గొరిల్లా పోరాటం చేసి అమరుడయ్యాడని, ఆదివాసీల గొంతుకగా నిలిచి ఎన్నో పోరాటాలు చేసిన గోండు జాతి ముద్దుబిడ్డ కొమురం భీం అని అన్నారు. అనంతరం ఆయన పోరాట పటిమను కొనియాడారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలు అభివృద్ధి పథంలో పయనించాలి

- ఎంపీడీవో సుదర్శన్

వనపర్తి రూరల్, అక్టోబర్ 27 : ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ గ్రామాలు అభివృద్ధి పథంలో పయనించేలా పని చేయాలని ఎంపీడీవో సుదర్శన్ సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, టీఏ, ఎఫ్ఏలతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని సమస్యలు, పన్ను వసూలు, తాగునీటి సమస్యలు, నర్సరీల నిర్వహణ, ఉపాధి హామీ పనులు వంటి పలు అంశాలపై చర్చించారు. గ్రామీణ ఉపాధి హామీ పనులకు కనీసం 50మంది కూలీలు వచ్చే విధంగా ప్రణాళిక చేయాలన్నారు. పంచాయతీలో పనిచేస్తున్న కార్యదర్శులు అంకితభావంతో పని చేయాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో ఎలాంటి సమస్యలకు తావు లేకుండా అన్ని వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపులు వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో ఏపీవో సుకన్య, ఈసీ భాస్కర్ , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన పంచాయతీ కార్యదర్శులు, టీఏ, ఎఫ్ఏలు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ' 1 ' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

WANTED

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

PLOT FOR SALE

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

KIDNY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

WANTED

★ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794